
RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | ఎడిటర్ : చెరుకు ఉపేందర్ | గురువారం | 14 -03 - 2024
సంపుటి: 1 | సంచిక : 294 | పేజీలు : 4 | వెల : 5/-

## టీఎస్ టీజీగా మారుస్తూ గెజిట్ జారీ




4లో

# రూల్.. రుమాల్ కారు ధమాల్

## అధికారం ఉన్న చోటే ఆ నేతలు



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :**
చెరువులో నిండా నీళ్లు ఉన్నప్పుడే కప్పలు మెండుగా ఉంటాయి. బెకబెకమంటూ అరుస్తూ చెరువుకు కొత్త సందడి తీసుకొస్తాయి. అదే చెరువులో నీళ్లు లేకుంటే తలో దారి చూసుకుంటాయి. రాజకీయాలు కూడా చెరువులో నీళ్ల లాంటివే. అధికారం ఉన్నప్పుడు ఎక్కడెక్కడ నుంచో నాయకులు వస్తూ ఉంటారు. కండువా కప్పుకొని నినాదాలు చేస్తూ ఉంటారు. పదవులు ఇస్తే భజనలు చేస్తారు. అదే అధికారం పోతే ఎవరి దారి వారు చూసుకుంటారు.. ప్రస్తుతం ఇలాంటి పరిస్థితినే భారత రాష్ట్ర సమితి అలియాస్ తెలంగాణ రాష్ట్ర సమితి చవిచూస్తోంది.. మొన్నటిదాకా హైదరాబాద్ తెలంగాణ భవన్, ఢిల్లీ, నాందేడ్ లోని పార్టీ కార్యాలయాల్లో నిండుగా నాయకులు, మెండుగా కార్యకర్తలతో కిటకిటలాడేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు..తెలంగాణ రాష్ట్ర సమితి 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు టిడిపి ఎమ్మెల్యేలను తన పార్టీలో చేర్చుకుంది. కాంగ్రెస్ వాళ్లను చేర్చుకుంది.. 2018 ఎన్నికల్లోనూ భారీ మెజారిటీ వచ్చినప్పటికీ ప్రతిపక్ష ఎమ్మెల్యేలను తెలంగాణ రాష్ట్ర సమితి తనలో చేర్చుకుంది. 2023 ఎన్నికల్లో అధికారాన్ని కోల్పోయిన తర్వాత.. ఒక్కొక్కరుగా పార్టీని విడిపోతున్నారు. బయటికి చెప్పడం లేదు గానీ పార్లమెంట్ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి తరఫున పోటీ చేసేందుకు కొన్ని స్థానాల్లో అభ్యర్థులు ముందుకు రావడం లేదంటే పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. రంగారెడ్డి జిల్లాలో ఇప్పటికే పట్నం మహేందర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకున్నాడు. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల ముందు మహేందర్ రెడ్డి కి పిలిచి మరి కేసీఆర్ మంత్రి పదవి కట్టబెట్టాడు. ఆయన సతీమణిని జెడ్పి చైర్మన్ ను చేశాడు. అయినప్పటికీ మహేందర్ రెడ్డి నిలబడలేకపోయాడు. పైగా ఆయన భార్యకు కాంగ్రెస్ పార్లమెంట్ టికెట్ ఇప్పించుకున్నాడు. ఇక ఆదివారం హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే, ఇటీవల ఎన్నికల్లో ఈ అసెంబ్లీ స్థానం నుంచి భారత రాష్ట్ర సమితి తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసిన శానంపూడి సైదిరెడ్డి బిజెపిలో చేరారు.. శానంపూడి సైదిరెడ్డి అంతకుముందు అమెరికాలో ఉండే వాడు. అప్పట్లో హుజూర్ నగర్ స్థానంలో ఉప ఎన్నికలు జరిగినప్పుడు శానంపూడి సైదిరెడ్డి కి కెసిఆర్

> అధికారం ఉన్నప్పుడు బీఆర్ఎస్‌కు చెందిన హైదరాబాద్, ఢిల్లీ, నాందేడ్‌లోని పార్టీ కార్యాలయాలు నాయ కులు, కార్యకర్తలతో కిటకిటలాడేవి. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు.. అధికారాన్ని కోల్పో యిన తర్వాత ఒక్కొక్కరుగా పార్టీని వీడిపోతు న్నారు. బయటికి చెప్పడం లేదు గానీ పార్ల మెంట్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు కొన్ని స్థానాల్లో అభ్యర్థులు ముందుకు రావడం లేదం టే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.

మిగతా 2వ పేజీలో...

# 13 లక్షల కోట్లు ఆవిరి



**ముంబై - ప్రభాతసూర్యుడు :**
స్టాక్ మార్కెట్‌లో భారీ పతనం చోటు చేసుకుంది. ఇది ప్రారంభమైన వెంటనే, స్టాక్ మార్కెట్ వేగంగా పతనం ప్రారంభమైంది. సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా పతనం కాగా, నిఫ్టీ కూడా 350 పాయింట్లు పడిపోయింది. మధ్యాహ్నం 2.30 గంటలకు సెన్సెక్స్ 1,046 పాయింట్ల నష్టంతో 72,621 వద్ద, నిఫ్టీ 388 పాయింట్లు నష్టపోయి 21,947 వద్ద ట్రేడవుతున్నాయి. మార్కెట్‌లో నెలకొన్న గందరగోళ పరిస్థితుల కారణంగా ఒక్కరోజులో ఇన్వెస్టర్లు రూ.13 లక్షల కోట్లు నష్టపోయారు. స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లో భారీగా అమ్మకాలు జరగడం, అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలు మార్కెట్ క్షీణతకు కారణమని చెబుతున్నారు. ఈ తీవ్రమైన పతనం కారణంగా, మార్కెట్ సెంటిమెంట్ మారిపోయింది. అలాగే పెద్ద కంపెనీల షేర్లలో భారీ అమ్మకాలు జరిగాయి.ఇటీవల, సెబీ చీఫ్ మిడ్‌క్యాప్, స్మాల్ క్యాప్ స్టాక్‌లపై ఆందోళన వ్యక్తం చేశారు. వాటిపై సెబీ నిశితంగా నిఘా ఉంచుతోందని ఆయన చెపా-ఎరు. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ స్టాక్‌లలో తారుమారు సంకేతాలు ఉన్నాయి. ఈ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సెబీ చీఫ్ ఇన్వెస్టర్లను కోరారు. 2 రోజుల పాటు స్మాల్ క్యాప్ ఇండెక్స్‌లో అమ్మకాలు కనిపించాయి. అదే సమయంలో, మ్యూచువల్ ఫండ్స్, స్మాల్ క్యాప్, మిడ్‌క్యాప్ ఇండెక్స్‌ల భారీ అమ్మకాల కారణంగా ఈ రోజు మార్కెట్ విచ్ఛిన్నమైంది. ఇది కాకుండా అమెరికా ద్రవ్యోల్బణం గణాంకాలు ఆశించిన స్థాయిలో లేకపోవడం, దీని ప్రభావం భారత స్టాక్ మార్కెట్‌పై కనిపించింది. బుధవారం మధ్యాహ్నం వరకు స్టాక్ మార్కెట్ భారీ పతనం కారణంగా బిఎస్ఇ లిస్టెడ్ కంపెనీల మార్కెట్ క్యాప్ రూ.12.67 లక్షల కోట్లు తగ్గి, రూ.372 లక్షల కోట్లకు చేరుకుంది. కొద్ది గంటల్లోనే ఇన్వెస్టర్లు దాదాపు రూ.13 లక్షల కోట్ల నష్టాన్ని చవిచూశారు.అదానీ

మిగతా 2వ పేజీలో...

## 15న సీఎం ఇఫ్తార్ విందు

- హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లు
- పరిశీలించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ

3లో





## ఆరూరి ఇంటి దగ్గర హైడ్రామా

- బిజెపిలో చేరవద్దని అడ్డుకున్న బీఆర్ఎస్ నేతలు
- బుజ్జగించేందుకు విఫల ప్రయత్నాలు
- ప్రెస్ మీట్ పెట్టకుండా అడ్డంకులు

3లో

# ఎన్నికలకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

### రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :**
పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి భారత ఎన్నికల సంఘం ద్వారా ఏ క్షణంలోనైనా షెడ్యూల్ వెలువడే అవకాశం ఉన్నందున ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాలుగా సన్నద్ధమై ఉండాలని, ఎన్నికల ఏర్పాట్లను మరింత ముమ్మరం చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సూచించారు. జిల్లా కలెక్టర్లు, అసెంబ్లీ నియోజకవర్గాల




ఎన్నికల రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన ఎన్నికల నిర్వహణ అంశాలపై సుదీర్ఘ సమీక్ష

మిగతా 2వ పేజీలో...

# కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం బలి

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :**
ఒక పన్ను పాడైతే మిగతా అన్ని పళ్లు పీకేసుకుంటామా? ఎన్నికల్లో ప్రజలు అత్యాశకు పోయారా? ముఖ్యమంత్రి భాషపై కరీంనగర్ సభలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు తప్పు" అని తెలంగాణ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం అన్నారు. కేసీఆర్ చెప్పినట్లుగా పాడైంది పన్ను అయితే బాగుండేదని పొంగులేటి శ్రీనివాస్ అన్నారు. కానీ కేసిఆర్ అవినీతికి బలైంది కాళేశ్వరానికి వెన్నెముకలాంటి మేడిగడ్డ అని అన్నారు. మనిషికి వెన్నెముక ఎంత ముఖ్యమో కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ కూడా అంతే ముఖ్యమని అన్నారు. వెన్నెముక



విరిగిపోతే శరీరం ఎలా ఉంటుందో ఇప్పుడు కాళేశ్వరం పరిస్థితి కూడా అలాగే ఉందని అన్నారు. ఎత్తిపోతల, తిప్పిపోతల

మిగతా 2వ పేజీలో...




2లో

## సికింద్రాబాద్‌లో ఎన్ఐఎల్ఈటీ సెంటర్

సికింద్రాబాద్లో కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటి) సెంటర్ ను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. అవసరమైన రీతిలో యువతకు శిక్షణ, నైపుణ్యత అందించే లక్ష్యంతో.. సెంటర్‌ను ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు.

## ఎస్బీఐలో గోల్ మాల్..

### ఏడున్నర కోట్ల కుంభకోణం

హైదరాబాదులోని రామంతపూర్ లో ఇలా 15 కోట్లు షేర్ మార్కెట్లో పెట్టిన ఉదంతాం బయటికి రాకముందే.. సూర్యాపేటలోనూ గృహ రుణాల పేరుతో ఏడున్నర కోట్ల కుంభకోణం జరిగినట్టు తెలుస్తుంది. దీనిపై పోలీసులు గుట్టు చప్పుడు గాకుండా విచారణ చేశారని సమాచారం.




2లో

# జాగృతిపైనే కవిత దృష్టి!

జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనతో కేసీఆర్ టీఆర్ఎస్‌ని బీఆర్ఎస్ గా మార్చారు. ఆ సమయంలో కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో కవితే కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కు ప్రచారం వచ్చేలా చేయడంలో కవితే కీలకంగా వ్యవహరించారు. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు స్వరాష్ట్రంలో ఓటమి చవిచూడ టంతో కారు పార్టీ డీలా పడింది. జాతీయ రాజకీయాల సంగతి పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. తెలంగాణలో అనుకూల ఫలితం వచ్చి ఉంటే కవిత ఎంపీగా పోటీ చేసేవారు. కేసీఆర్ నేషనల్ పాలిటిక్స్ లో బిజీగా ఉండేవారు.. కవిత కూడా రాష్ట్ర రాజకీయాల్లో కనిపించేవారు. దీంతో నాలుగు ఉద్యోగాల తాలూకా మారక ఎక్కువగా కనిపించేది కాదు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. కవిత బీఆర్ఎస్ తరపున కాకుండా.. తెలంగాణ జాగృతి తరపన రాజకీయ కార్యక్రమాలు చేపడుతున్నారు.



4లో

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## ఎస్బీఐలో గోల్ మాల్..ఏడున్నర కోట్ల కుంభకోణం

సూర్యాపేట - ప్రభాతసూర్యుడు : భారతీయ స్టేట్ బ్యాంక్- వినియోగదారులకు చాలా నమ్మకమైన బ్యాంకుగా పేరుంది. అయితే కొన్నిచోట్ల బ్యాంకు మేనేజర్లుగా ఉన్నవారు వినియోగదారుల సొమ్మును అడ్డదారుల్లో తీసుకొని షేర్ మార్కెట్లో పెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. హైదరాబాదులోని రామంతపూర్ లో ఇలా 15 కోట్లు షేర్ మార్కెట్లో పెట్టిన ఉదంతాం బయటికి రాకముందే.. సూర్యాపేటలోనూ గృహ రుణాల పేరుతో ఏడున్నర కోట్ల కుంభకోణం జరిగినట్టు తెలుస్తుంది. దీనిపై పోలీసులు గుట్టు చప్పుడు గాకుండా విచారణ చేశారని సమాచారం. బాధితుల్లో.. ప్రభుత్వ ఉద్యోగులతో పాటు పోలీసులు ఉన్నట్లు సమాచారమ్.




# ఇందిరమ్మ ఇళ్లకు నాలుగు దశల్లో ఆర్థికసాయం..

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం దూకుడు పెంచింది. అధికారం లోకి వచ్చిన రెండు మూడు నెలల్లోనే పలు కీలక పథకాలు అమలు చేసి.. చెప్పిందే చేస్తాం అని నిరూపించుకుంటున్నారు రేవంత్ రెడ్డి అండ్ టీమ్. ఇప్పటికే ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంచింది. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించింది. ఇటీవల 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. రూ.500లకే సిలిండర్ స్కీం ప్రారంభించింది. తాజాగా మార్చి 11న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి శ్రీకారం చుట్టింది రేవంత్ సర్కార్. ఈ నేపథ్యంలో ఈ పథకానికి అర్హులు ఎవరు, ఎలా ఎంపిక చేస్తారు అనే గైడ్‌లైన్స్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. అవేంటో తెలుసుకుందాం. పేదలకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రేవంత్ సర్కార్ చెబుతోంది. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేరుస్తామని ప్రకటించింది. ఈ క్రమంలోనే గ్యారంటీల అమలుపై దృష్టిపెట్టింది. ఇందుకోసం అభయహస్తం పేరుతో అర్హుల నుంచి దరఖాస్తులు స్వీకరించింది. తర్వాత ఒక్కో పథకం అమలుకు శ్రీకారం చుడుతోంది. అభయహస్తం దరఖాస్తుల ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తోంది. గృహజ్యోతి, రూ.500 గ్యాస్ సిలిండర్ పథకానికి ఇలాగే లబ్ధిదారులను ఎంపిక చేసింది. తాజాగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రకటించింది. ఇల్లులేని పేదలకు ఇంటి నిర్మాణం కోసం ఆర్థికసాయం అందించబోతుంది. పథకం ఆరంభంలోనే ఇంటి నమూనాను సీఎం విడుదల చేశారు. ఇక ఇందిరమ్మ ఇళ్లు పథకానికి ఎవరు అర్హులంటే.. ప్రభుత్వం విడుదల చేసిన గైడ్‌లైన్స్ ప్రకారం.. ఇందిరమ్మ ఇంటిని మహిళల పేరిట మాత్రమే ఇస్తారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న కుటుంబాలు ఈ పథకానికి అర్హులు. తొలిదశలో సొంతంగా జాగా ఉండి, అందులో ఇల్లు లేనివారికి ఆర్థికసాయం అందుతుంది. లబ్ధిదారులు స్థానికులై ఉండాలి. అద్దుకు ఉన్నవారు కూడా అర్హులు. ఇక ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారల ఎంపిక జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆధ్వర్యంలో జరుగుతుంది. కలెక్టర్లు ఫైనల్ లిస్టు రెడీ చేస్తారు. గ్రామ పంచాయతీలో ఉన్న జనాభా ఆధారంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తారు. తర్వాత లబ్ధిదారుల జాబితాను గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లు వార్డు మీటింగ్‌లు నిర్వహించి ప్రకటిస్తారు. తర్వాత ఆర్డీవో ద్వారా కలెక్టర్‌కు పంపిస్తారు. ఇన్‌చార్జి మంత్రి ఫైనల్ చేస్తారు.



**నాలుగు దశల్లో ఆర్థికసాయం..**

**ఇక లబ్ధిదారులకు ఇందిరమ్మ పథకం కింద రూ.5 లక్షల సాయం అందిస్తుంది. సొంత జాగా ఉన్నవారికి మొదట సాయం ఇవ్వనున్నారు. మొత్తం నాలుగు దశల్లో ఆర్థికసాయం అందుతుంది. బేస్‌మెంట్ పూర్తయ్యాక రూ.లక్ష, స్లాబ్ లెవల్‌కు వచ్చాక మరో రూ.లక్ష, స్లాబ్ పూర్తయ్యాక రూ.2 లక్షలు, ఇల్లు పూర్తయిన తర్వాత మరో రూ.లక్ష ప్రభుత్వం లబ్ధిదారులకు చెల్లిస్తుంది. గత ప్రభుత్వం డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరుగకుండా, అవకతవకలకు తావు లేకుండా అర్హులను ఎంపిక చేయాలని సీఎం ఆదేశించారు.**

## ఫ్రీ హాలీం తొక్కిసలాట, పోలీసుల లాఠీచార్జ్

### హోటల్ యజమానిపై కేసులు నమోదు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : మలక్ పేట ఫ్రీ హాలిమ్ హోటల్ ఓనర్ మొహమ్మద్ ఆయూబ్ ని అరెస్ట్ చేసిన మలక్ పేట పోలీసులు పల్లు సెక్షన్ల కింద కేసు నమోదు చేసారు. మలక్ పేట ముసారం బాగ్ చౌరస్తా వద్ద ఫ్రీ హాలిమ్ అంటూ అజీబో హోటల్ ఓనర్ మొహమ్మద్ ఆయూబ్ సోషల్ మీడియా లో ప్రమోట్ చేసారు. రంజాన్ మొదటి ఉపవాస రోజున తన హోటల్ ప్రమోషన్ కోసం సోషల్ మీడియా మద్యమలలో సాయంత్రం 7గంటల నుండి 8గంటల వరకు ఫ్రీ హాలిమ్ అంటూ సోషల్ మీడియాలలో పోస్టులు పెట్టారు. ఫ్రీ హాలిమ్ అని సోషల్ మీడియాలలో వచ్చిన వీడియోలను స్పందిస్తూ వందలాది మంది యువత హోటల్ వద్ద కు చేరుకున్నారు. వందలాది మంది యువత రావడంతో కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ అయింది. శాంతిభద్రతలు అదుపు తప్పకుండా పోలీసులు యువతను చెదరగొట్టి అజీబో హోటల్ ముసువేయించారు.. ఇంత రాదంతం చేసిన హోటల్ యజమాని మొహమ్మద్ ఆయూబ్ ను అరెస్ట్ చేసి నిందితుడు పై ఐపీసీ సెక్షన్ లు 341,290,188, 21/76 సిపి యాక్ట్ కింద బుక్ చేసి అరెస్ట్ చేశారు.



## కేసీఆర్ అవినీతికి కాళేశ్వరం బలి

మొదటిపేజీ తరువాయి..
అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ వెన్నెముక అయిన మేడిగడ్డ బ్యారేజీ మొత్తం 22 పిల్లర్లలో దాదాపు 7 పిల్లర్లు 3 ఫీట్ల మేరకు కుంగిపోయాయని అన్నారు. ఈ విషయాన్ని ఎన్ఎస్డీఏ, కేంద్ర ప్రభుత్వ జల వనరుల నిపుణులు, మన ప్రభుత్వ నిపుణులు, రిటైర్డ్ ఇంజనీరింగ్ అధికారులు, మేధావులు, రైతు సంఘాల నేతలు, ప్రజా ప్రతినిధులు, వివిధ పత్రికల ఎడిటర్లు, జర్నలిస్ట్ లు ఇలా ప్రజలు అందరూ ఏకరువు పెడుతున్నారని అన్నారు. అపర మేధావి కేసీఆర్ సమస్యను చిన్నదిగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ప్రజలు అత్యాశకు పోయారని ప్రజాతీర్పును కేసీఆర్ చులకన చేస్తున్నారని, తనకు ఓటు వేసినంత కాలం ప్రజలు మంచివారు, వ్యతిరేకంగా ఓటు వేస్తే మాత్రం ప్రజలకు తెలివి లేదు మూర్ఖులు అన్నట్లుగా కేసిఆర్ మాట్లాడుతున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా తీర్పును ఆమోదిస్తున్నామని ఈరోజు వరకు కేసీఆర్ నోటినుండి వెలువడిందా? ప్రజా తీర్పును ప్రశ్నించేలా కేసీఆర్ మాట్లాడడం ఎంత వరకు సమంజసం ? కాంగ్రెస్ పార్టీ మానిఫెస్టోను కాపీ చేసి 400కు సిలిండర్ ఇస్తానంటే కూడా కేసీఆర్ హామీలను ప్రజలు నమ్మలేదని పొంగులేటి అన్నారు. మేడిగడ్డ తర్వాత అన్నారం సుందిళ్ల పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉందని పొంగులేటి అన్నారు. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదని.. అన్నారం సుందిళ్ళకు కూడా పాకిందని అన్నారు. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారని కాళేశ్వరం కెసిఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం అని విమర్శించారు. మేడిగడ్డ బ్యారేజీ తర్వాత అన్నారం బ్యారేజీ, సుందిళ్ల ప్రాజెక్టుల పరిస్థితి కూడా చాలా ఆందోళనకరంగా ఉంది. కేసీఆర్ అవినీతి జబ్బు ఒక మేడిగడ్డకే పరిమితం కాలేదు. ఆ జబ్బు అన్నారం సుందిళ్ళకు కూడా పాకింది. తానే ఇంజనీర్, తానే డిజైనర్, తానే తాపీ మేస్త్రి అనే విధంగా వ్యవహరించారు. కాళేశ్వరం కేసీఆర్ అవినీతి అహంకారానికి మూర్ఖత్వానికి నిదర్శనం" అని పొంగులేటి విమర్శించారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలు పాల్గొనకుండా పారిపోయిన పెద్దమనిషి 80వేల పుస్తకాలు చదివిన మేధావి కాళేశ్వరం రూపశిల్పి ఇప్పుడు టీవీల ముందుకు వచ్చి మాట్లాడుతారంట అని ఎద్దేవా చేశారు.





# టీఎఫ్‌డబ్ల్యూజే డైరీ ఆవిష్కరణ

- **మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి చేతులమీదుగా విడుదల**
- **కృతజ్ఞతలు తెలిపిన టీఎఫ్‌డబ్ల్యూజే రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్**

హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు : తెలంగాణ ఫెడరేషన్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీఎఫ్ డబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు సగరపు ప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన 2024 నూతన సంవత్సర డైరీని మున్సిపల్ శాఖ రీజనల్ డైరెక్టర్ పి .శ్రీనివాస్ రెడ్డి తన కార్యాలయంలో బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న సగరపు ప్రసాద్ కృషిని అభినందించారు. ఈ సగరపు ప్రసాద్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## రూల్.. రుమాల్.. కారు ఢమాల్

మొదటిపేజీ తరువాయి..
ఏరికోరి మరి టికెట్ ఇచ్చాడు. ఆయనను గెలిపించేందుకు రకరకాల ప్రయత్నాలు చేశాడు. చివరికి గెలిపించుకున్నాడు. సైదిరెడ్డిని ఎమ్మెల్యేను చేశాడు. రెండు సంవత్సరాల పాటు ఎమ్మెల్యేగా పని చేసిన సైదిరెడ్డి.. ఇటీవలి ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓడిపోయాడు. ఇక అప్పటినుంచి భారత రాష్ట్ర సమితికి దూరంగా ఉంటున్నాడు. హఠాత్తుగా ఆదివారం బిజెపిలో చేరాడు. మహేందర్ రెడ్డి, సైదిరెడ్డి.. ఇంకా చాలామంది నాయకులు కాంగ్రెస్ లేదా బీజేపీలో చేరారు. భవిష్యత్తు కాలంలో చాలామంది చేరుతారనే వార్తలు వినిపిస్తున్నాయి. పార్లమెంట్ ఎన్నికల ముందు ఇలాంటి పరిణామాలు భారత రాష్ట్ర సమితికి ఇబ్బందికరమైనవే. ఇదే విషయాన్ని రాజకీయ విశ్లేషకులు మరో విధంగా చెబుతున్నారు. గతంలో ప్రతిపక్షాలను తీవ్రంగా ఇబ్బంది పెట్టిన కేసీఆర్.. తానే ప్రతిపక్షంగా మారిన తర్వాత ఆ ఇబ్బంది ఎలా ఉంటుందో స్వయంగా చవిచూస్తున్నాడని అంటున్నారు. ఇప్పుడు కేసీఆర్ ముందున్న లక్ష్యం ఉన్న క్యాడర్ ను కాపాడుకోవడం.. అది అంత సులభం కాదు. ఎందుకంటే రేవంత్ రెడ్డి ఊరుకునే రకం కాదు. మరోవైపు పార్లమెంట్ ఎన్నికల్లో గెలిస్తే బిజెపి పూర్తిస్థాయిలో తెలంగాణపై దృష్టి పెడుతుంది.. కాంగ్రెస్ నుంచి ఎలాగూ నాయకులు వెళ్లలేరు. అప్పుడు అంతిమంగా ఆ ప్రభావం భారత రాష్ట్ర సమితిపై పడుతుంది. అన్ని రకాల ప్రయోగాలు చేసి బిజెపి వారిని తన పార్టీలోకి లాక్కుంటుంది. అప్పుడు భారత రాష్ట్ర సమితి మరింత ఉక్కపోతను ఎదుర్కోవాల్సి ఉంటుంది. అందుకే అంటారు పెద్దలు.. ప్రజల్లో నుంచి వచ్చిన వాళ్ళని నాయకులుగా స్వీకరించాలి. నాయకులుగా తీర్చిదిద్దాలి. అంతేతప్ప రెడీమేడ్ కండువా వేసుకున్న వారిని నాయకులుగా మార్చితే.. ఆ కండువా ఉన్నంతవరకే వారి నాయకులుగా ఉంటారు. కండువా మార్చిన మరుక్షణమే, వారి అసలు రూపాన్ని చూపిస్తారని.. ప్రస్తుతమిది భారత రాష్ట్ర సమితి నాయకత్వానికి అర్థమవుతోంది. అది కూడా అధికారం కోల్పోయిన మూడు నెలలకే.



## 13 లక్షల కోట్లు ఆవిరి

మొదటిపేజీ తరువాయి..
ఎంటర్‌ప్రైజెస్, పవర్ గ్రిడ్, అదానీ పోర్ట్స్, ఎన్‌టీపీసీ, కోల్ ఇండియా షేర్లు నేడు 5 శాతానికి పైగా పడిపోయాయి. అదే సమయంలో ఈ క్షీణత మధ్య, ఎంఅ స్టాక్ 5 శాతానికి పైగా పెరుగుదలను చూపుతోంది. కోటక్ బ్యాంక్, ఐసీఐసీ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు లాభపడుతున్నాయి. అదానీ స్టాక్స్ పతనం కారణంగా, అదానీ గ్రూప్ మార్కెట్ క్యాప్ రూ. 90,000 కోట్లు తగ్గింది. గౌతమ్ అదానీ 100 బిలియన్ డాలర్ల క్లబ్ నుండి బయట పడింది. బుధవారం అదానీ అన్ని షేర్లలో క్షీణత కనిపించింది. వీటిలో అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు అత్యధికంగా 9 శాతం పడిపోయాయి. ఇది కాకుండా అదానీ టోటల్ గ్యాస్ 7%, అదానీ ఎంటర్‌ప్రైజెస్ 6%, అదానీ విల్మార్ 4%, అదానీ పోర్ట్ 5%, అదానీ గ్రీన్ సొల్యూషన్ 4.5%, అదానీ పవర్ 5% పడిపోయాయి.




## ఎన్నికలకు అన్నివిధాలా సన్నద్ధం కావాలి

మొదటిపేజీ తరువాయి..
జరిపారు. ఓటరు నమోదు, మార్పులు-చేర్పులకు సంబంధించిన దరఖాస్తుల పరిశీలన, వాటి సత్వర పరిష్కారం, 18 - 19 వయస్సు కలిగిన యువతచే ఓటరు జాబితాలో పేర్లు నమోదు కోసం దరఖాస్తులు చేయించడం, పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, మోడల్ పీ.ఎస్ ల ఏర్పాటు, మృతి చెందిన, వలస వెళ్లిన ఓటర్ల విషయంలో చేపట్టాల్సిన చర్యలు, సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల గుర్తింపు, ఎన్నికల సిబ్బంది నియామకం, వారికి శిక్షణ తరగతులు నిర్వహించడం, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల రాండమైజేషన్, భద్రతాపరమైన ఏర్పాట్లు తదితర అంశాలను సమీక్షిస్తూ, జిల్లా ఎన్నికల అధికారులకు మార్గనిర్దేశం చేశారు. గత ఎన్నికల సందర్భంగా అవాంఛనీయ సంఘటనలు జరిగిన పోలింగ్ కేంద్రాలను గుర్తించి, ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. సెక్టోరల్ అధికారులచే సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల జాబితాను సేకరించాలని, వాటి వివరాలను సకాలంలో పంపించాలన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన సిబ్బందిని ఇప్పటికే నియమించినట్లైతే శనివారం మొదటి ర్యాండమైజేషన్ జరపాలని, ఈ.వీ.ఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియను కూడా ఒకే రోజున, ఒకే సమయంలో అన్ని జిల్లాలలో చేపట్టాలని సూచించారు. ఎన్నికల సిబ్బందికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం అందుబాటులో ఉండేలా చూడాలని, తమకు పోస్టల్ బ్యాలెట్ వసతి కల్పించలేదని ఏ ఒక్కరు కూడా ఫిర్యాదు చేసేందుకు ఆస్కారం కల్పించవద్దని హితవు పలికారు. వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని సమర్దవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్ ను తయారు చేయాలని, ఎన్నికల షెడ్యూల్ కు పెండింగ్లో ఉన్న ఫామ్సు అన్నియు పూర్తి చేయాలనీ అన్నారు. పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని నోడల్ అధికారులకు సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ విజయకుమారి, శ్రీనివాసులు ,ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు శ్రినివాస్ , సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఎన్ఐఈఎల్ఐటిను ప్రారంభించిన కిషన్ రెడ్డి

సికింద్రాబాద్ - ప్రభాతసూర్యుడు : సికింద్రాబాద్లో కేంద్రప్రభుత్వ ఆధ్వర్యంలో నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఎన్ఐఈఎల్ఐటి) సెంటర్ ను కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి వర్చువల్‌గా ప్రారంభించారు. కిషన్ రెడ్డి మాట్లాడుతూ నీలిట్ (నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ) మన ప్రాంతంలో ప్రారంభం కానుండటం.. ఈ విద్యా సంవత్సరం నుంచే శిక్షణాతరగతులు ప్రారంభం కానుండటం.. చాలా సంతోషం. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యుగం నడుస్తోంది. ఇందులో.. భారతదేశం రానున్న రోజుల్లో పూర్తిగాతన పట్టును పెంచుకుంటోందని అన్నారు. మన తెలుగు యువత అమెరికా, బ్రిటన్, యూరోపియన్ దేశాల్లో ఎలక్ట్రానిక్స్, ఐటీ రం గంలో సత్తాచాటుతున్నారు. ఇవాళ అంతర్జా తీయంగా ఏ పెద్ద కంపెనీ సీఈవో అయినా.. మనదేశానికి చెందినవారో.. మనభారత సంతతికి చెందినవారే ఉంటున్నారు. ఈ రంగంలో మరింత ముందడుగు వేసేందుకు.. ప్రపంచ స్థాయిలో.. మన యువతను తీర్చదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ముందుకెళ్లేందుకు.. అవసరమైన రీతిలో యువతకు శిక్షణ, నైపుణ్యత అందించే లక్ష్యంతో.. నీలిట్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక కార్యదర్శి డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, ంయాఐ, అఖా, శ్రీ శ్రీకాంత్ సిన్హా, నీలిట్ చెన్నై డైరెక్టర్ శ్రీ కేఎస్ లాల్మోహన్ తోపాటుగా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com


# మోడీ త్యాగమూర్తి : ఈటల



సికింద్రాబాద్ - ప్రభాతసూర్యుడు : నన్ను ఎవరూ తిట్టవద్దు అని కోరుకుంట అది నా వీక్ నేస్. ఎవరు నన్ను విమర్శించకుండా చూసుకుంటా అది నా బలహీనత అని మాల్కాజ్ గిరి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ అన్నారు. నేను చేరింది రైటిస్ట్ పార్టీలో కాదు ఒక రాజకీయ పార్టీలో. నేను చేరింది మంచి పరిపాలన అందించే పార్టీలో. మోదీ గారిలో నచ్చిన విషయం ఆయన జీవితాన్ని దేశంకోసం అంకితం చేయడం. త్యాగమూర్తి. ఇలాంటివారికి ప్రజాసేవ తప్ప వేరే ఫిలాసఫీ ఉండదని అన్నారు. నేను డబ్బును, మద్యంను, కుట్రను నమ్ముకున్న వాన్ని కాదు. ప్రజల కన్నీళ్లు, ఆకలి, దుఖాన్ని స్వ-యంగా అనుభవించిన వాన్ని. అదే నా మెరిట్. నేను పొలిటికల్ పిచ్చోన్ని. నాకు ప్రజాసేవ తప్ప వేరే యావగేషన్ లేదు. డబ్బు సంస్కృతినీ, నీచరాజకీయ సంప్రదాయాలను తొక్కివేసి నాకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నానని అన్నారు.

# 22,217 ఎలక్టోరల్ బాండ్స్ విక్రయం

న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు : ఎలక్టోరల్ బాండ్స్ కేసులో తీరుపై సుప్రీంకోర్టు అక్షింతలు వేసిన వెంటనే ఆ బ్యాంక్ అప్రమత్తమైంది. కోర్టు చెప్పిన గడువులోగా ఆ వివరాలు సమర్పించింది. ఈ మేరకు సుప్రీంకోర్టులో ఓ అఫిడవిట్ దాఖలు చేసింది. ధర్మాసనం ఆదేశాల మేరకు తాము వివరాలన్నీ ఎన్నికల సంఘానికి సమర్పించినట్టు అందులో పేర్కొంది. పెన్ డ్రైవ్ రూపంలో ఈ వివరాలు ఇచ్చినట్టు తెలిపింది. అందులో రెండు ఖఆఈ ఫైల్స్ ఉన్నాయని, వాటికి పాస్‌వర్డ్ ప్రొటెక్షన్ కూడా ఉందని అఫిడవిట్‌లో వెల్లడించింది. 2019 ఏప్రిల్ నుంచి 2024 ఫిబ్రవరి 15వ తేదీ వరకూ మొత్తంగా 22,217 ఎలక్టోరల్ బాండ్స్ విక్రయించినట్టు తెలిపింది. వీటిలో రాజకీయ పార్టీలు దాదాపు 22,030 బాండ్స్‌ని రెడీమ్ చేసుకున్నాయని స్పష్టం చేసింది. మిగతా 187 బాండ్స్‌ని రెడీమ్ చేసి నిబంధనల ప్రకారం ఆ నిధులన్నీ




ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిలో జమ చేసినట్టు తెలిపింది. నిజానికి ఈ స్కీమ్ ప్రకారం..దాతలు ఎవరైనా ≈ఃఎ నుంచి బాండ్స్‌ని కొనుగోలు చేసి తమకి నచ్చిన పార్టీకి విరాళం ఇచ్చేందుకు వీలుంది. 15 రోజుల్లోగా ఆ బాండ్స్‌ని రెడీమ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఒకవేళ ఆలోగా రెడీమ్ చేసుకోకపోతే అవి ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధిలో జమ అవుతాయి. అయితే...సుప్రీంకోర్టు ఫిబ్రవరి 15వ తేదీన సంచలన తీర్పునిచ్చింది. ఈ బాండ్‌ల విక్రయాలను నిలిపివేయాలని ఆదేశించింది. నల్లధనాన్ని అరికట్టడానికి ఇదొక్కటే మార్గం కాదని స్పష్టం చేసింది.

# బీజేపీకి గజకేసరి యోగం!

న్యూఢిల్లీ - ప్రభాతసూర్యుడు : 300 కు పైచిలుకు స్థానాల్లో విజయం సాధించి.. మూడోసారి అధికారంలోకి వస్తాం. " ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నుంచి మొదలు పెడితే జేపీ నడ్డా వరకు ఇదే విషయాన్ని పదే పదే చెబుతున్నారు. ఇక స్థానికంగా ఉన్న నాయకుల మాటలకైతే ఇక లెక్కేలేదు. నిజంగా బిజెపి 300 కు మించి పార్లమెంటు స్థానాల్లో విజయం సాధిస్తుందా? ఆ పార్టీలో ఆ స్థాయిలో ఆత్మవిశ్వాసానికి కారణం ఏంటి? క్షేత్రస్థాయిలో బిజెపికి అంత సానుకూల పవనాలు ఉన్నాయా? అనే ప్రశ్నలు ఆసక్తికరంగా మారాయి. ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు ఎలాగైనా మాట్లాడుతారు. ఎందుకంటే అలా మాట్లాడకపోతే ప్రజలు తమకు ఓట్లు వేయరని నాయకుల నమ్మకం. ఈసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిసా-మని చెబుతున్న బిజెపికి సంబంధించిన జాతకాన్ని ఒకసారి పరిశీలిస్తే.. భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 6 1980 ఉదయం 11: 45 నిమిషాలకు ఏర్పాటయింది.బిజెపి ఏర్పాటు నాటి సమయాన్ని బట్టి.. ఆ పార్టీకి సంబంధించిన రాశి, ఇతర గ్రహబలాలు మొదటి నుంచి ఒకింత ఆసక్తికరంగానే ఉన్నాయి. ఈ పార్టీ గెలుపు, ఓటములను తారుమారు చేయగలదు. ఈసారి ఎన్నికల్లో కూడా బిజెపికి అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయనే చెబుతున్నారు. బిజెపి జన్మ నక్షత్రం విభాగంలో లగ్నం, వారసుడు ఇద్దరు నాలుగో ఇంట్లో ఉన్నారు. ఇలా ఉంటే అది మతపరమైన వ్యవహారాలకు సూచిక. ప్రస్తుతం బిజెపి మతపరమైన వ్యవహారాలతోనే ప్రయోజనం పొందుతోంది. దీనివల్ల ఒక సెక్షన్ ప్రజల నుంచి దానికి ఆదరణ లభిస్తోందని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు చెబుతున్నారు.. అయోధ్య రామ మందిర నిర్మాణం, ద్వారక అభివృద్ధి వంటి అంశాలను ఎన్నికల్లో బిజెపి ఉపయోగించుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.



ఈసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సాధిస్తామని చెబుతున్న బిజెపికి సంబంధించిన జాతకాన్ని ఒకసారి పరిశీలిస్తే.. భారతీయ జనతా పార్టీ ఏప్రిల్ 6 1980 ఉదయం 11: 45 నిమిషాలకు ఏర్పాటయింది.బిజెపి ఏర్పాటు నాటి సమయాన్ని బట్టి.. ఆ పార్టీకి సంబంధించిన రాశి, ఇతర గ్రహబలాలు మొదటి నుంచి ఒకింత ఆసక్తికరంగానే ఉన్నాయి.

వీటివల్ల బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని జ్యోతిష్య నిపుణులు అంచనా వేస్తున్నారు.. మరోవైపు ఫిబ్రవరి 16న బీజేపీకి చంద్రుని ప్రధాన కాలంలో బుధుడు ఉపకారిగా ప్రవేశించడంతో గజకేసరి యోగం కలిగింది.గజకేసరి యోగం వల్ల పార్టీకి విజయం లభిస్తుందని తెలుస్తోంది. దీనివల్ల బిజెపి మరోసారి అధికారాన్ని దక్కించుకునే అవకాశం ఉందని, గెలుపు కోసం అది అనేక రకాల ప్రయత్నాలు చేస్తుందని, ప్రజల్లో విశ్వాసాన్ని చూరగొనే పనులు చేపడుతుందని జ్యోతిష్య శాస్త్ర నిపుణులు అంటున్నారు.



# బీఆర్ఎస్ ఒక సచ్చిన పాము

## బీజేపీ నేత లక్ష్మణ్

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : పార్లమెంట్ ఎన్నికల అనంతరం తెలంగాణ లో బీజేపీ డబుల్ ఇంజన్ సర్కారు ఏర్పాటు కు మార్గం సుగమం అవుతుందని బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ అన్నారు. తెలంగాణా లో బీజేపీ పాగా వేయడం ఖాయం. ఐదేళ్ల తర్వాత ఎన్నికల్లో అయినా లేదా వారంతట వారు ప్రభుత్వం ను పడగొట్టుకుంటారు. దానికి బాధ్యులు వారే. ఎన్నికలు ఎప్పుడు జరిగినా బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు ఖాయం. ఆరు గ్యారెంటీ లు అమలు చేయకపోతే లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ కు బుద్ధి చెబుతారని అన్నారు. తెలంగాణా లో టీఆర్ఎస్ ఒక చచ్చిన పాము. బీఆర్ఎస్ చీలికలు పేలికలుగా విడిపోయింది. కాంగ్రెస్ పార్టీనే బీఆర్ఎస్‌కు బలం చేకూర్చే కుట్రలు చేస్తుంది. దేశంలో కాంగ్రెస్ నామరూపాలు లేకుండా పోతోంది , ప్రజలు చీదరించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకుడి మీద విశ్వాసం ఉంటే రాహుల్‌ను ప్రధానిగా ప్రకటించండి., అని అన్నారు.

# రామేశ్వరం కేఫ్ పేలుళ్ల కేసులో అరెస్ట్

చెన్నై - ప్రభాతసూర్యుడు : బెంగళూరు రామేశ్వరం కేఫ్ పేలుడు కేసులో ఎన్ఐఏ ఓ వ్యక్తిని అరెస్ట్ చేసింది. గత నెల ఈ కేఫ్‌లో పేలుడు సంభవించగా 10 మంది గాయపడ్డారు. అప్పటి నుంచి నిందితుడి కోసం గాలిస్తోంది ఎన్ఐఏ. ఇప్పుడు అరెస్ట్ అయిన వ్యక్తి ప్రధాన నిందితుడికి సహకరించినట్టుగా తెలుస్తోంది. ఈ వ్యక్తి పేరు షబీర్‌గా వెల్లడించారు పోలీసులు. బళ్లారిలో అరెస్ట్ చేశారు. మార్చి 1 వ తేదీన పేలుడు సంభవించగా...మార్చి 3వ తేదీన ఎన్ఐఏ కి ఈ కేసు బదిలీ అయింది. అప్పటి నుంచి ప్రధాన నిందితుడిని పట్టుకునేందుకు అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నారు. స్థానికుల నుంచి సమాచారం సేకరిస్తున్నారు. ప్రధాన నిందితుడు ఓ బస్ స్టేషన్‌లో



బ్యాగ్‌తో తిరిగిన విజువల్స్ అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. పేలుడు సంభవించిన గంట తరవాత ఓ బస్‌లో ప్రయాణించాడు. ఈ ఘటన తరవాత నిందితుడి తన దుస్తులు మార్చుకుని బస్‌లో రకరకాల ప్రాంతాల్లో ప్రయాణించినట్టు ఎన్ఐఏ ప్రాథమిక విచారణలో తేలింది. పేలుడు సంభవించిన వారం రోజులకు మళ్లీ కేఫ్‌ని తెరిచారు. ఈ సారి భద్రతని మరింత కట్టుదిట్టం చేశారు. లోపలికి వచ్చే ముందే కస్టమర్స్‌ని పూర్తి స్థాయి లో తనిఖీలు చేస్తున్నారు.

# ఆరూరి రమేష్ ఇంటి దగ్గర హైడ్రామా

వరంగల్ - ప్రభాతసూర్యుడు : లోక్‌సభ ఎన్నికల ముందు తెలంగాణలో రాజకీయాల్లో అనూహ్యమైన మార్పులు జరుగుతున్నాయి. ముఖ్యంగా బీఆర్ఎస్‌లో పరిస్థితులు ఆసక్తికరమైన మలుపులు తిరుగుతున్నాయి. అధికారానికి దూరమైన కారణంగా చాలా మంది నేతలు ఆ పార్టీని వీడి వేరే పార్టీల్లోకి వెళ్లిపోతున్నారు. ఇది ఆ పార్టీ కేడర్‌కు తీవ్ర నిరాశకు గురి చేస్తోంది. అలా పార్టీ మారాలని ఆలోచన ఉన్న వారిలో హనుమకొండకు చెందిన ఆరూరి రమేష్. ఆయన పార్టీ మారాలని నిర్ణయించుకున్న తర్వాత మీడియాతో మాట్లాడుతున్న టైంలో స్టోరీ మరో మలుపు తీసుకుంది. ఆయన రాజీనామా విషయాన్ని తెలుసుకున్న బీఆర్ఎస్ అధినాయకత్వం దూతలను పంపించింది. ఆయన్ని బుజ్జగించాలని పార్టీ మారొద్దని సర్దిచెప్పాలని సూచించింది. అధినాయకత్వం ఆదేశాలతో రంగ ప్రవేశం చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్, ఇతర బీఆర్ఎస్ నేతలు



ఆరూరి రమేష్ ఇంటికి వచ్చి మాట్లాడారు. మీడియాతో మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్న ఆయన్ని ఇంట్లోకి తీసుకెళ్లి బుజ్జగించే ప్రక్రియ చేపట్టారు. తాము హరీష్‌రావు ఆదేశాలతోనే వచ్చామన్నారు బీఆర్ఎస్ నేతలు. పార్టీకి రాజీనామా చేయాలనే ఆలోచన మానుకోవాలని సూచించారు. సాయంత్రానికి హరీష్ హనుమకొండ చేరుకుంటారని సమస్యలు ఉంటే ఆయనతో చర్చించాలని హితవు పలికారు.ఆరూరి కీలక ప్రకటన చేసే ముందు తన అనుచరులతో మంతనాలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన ఇంటికి అనుచరులు, అభిమానులు భారీగా చేరుకున్నారు. జై ఆరూరీ అంటూ నినాదాలు చేశారు. బుజ్జగించేందుకు నాయకులు వచ్చే టైంలో కూడా పెద్ద పెద్దగా నినాదాలు చేశారు. ఈ నినాదాల మధ్య ఇంటిలో కాసేపు మంతనాలు జరిగిన నేతలు... ఆయన్ని వెంటనే కారులో ఎక్కించుకొని హరీష్‌రావు వద్దకు తీసుకెళ్లారు. సాయంత్రం వరకు ఎదురు చూస్తేపరిస్థితులు ఎలా మారతాయనే తెలియదని గ్రహించి హనుమకొండ నుంచి బయల్దేరారు. అమిత్‌షా హైదరాబాద్‌లో పర్యటనలో ఉన్న టైంలో ఆరూరి రమేష్ ఆయన్ని కలిశారు. బీజేపీలో చేరేందుకు సుముఖత వ్యక్తం చేశారు. దీనిపై ప్రకటన చేసేందుకు సిద్ధమవుతున్న టైంలో బీఆర్ఎస్ నేతలు అలర్ట్ అయి ఆయన్ని బుజ్జగించే పనిలో పడ్డారు.



# 15న ఎల్బీ స్టేడియంలో సీఎం ఇఫ్తార్ విందు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : ముస్లీముల పవిత్ర రంజాన్ మాసంలో తొలి శుక్రవారం 15వ తేదీన ఎల్బీ స్టేడియంలో ఇఫ్తార్ విందును రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ ఇఫ్తార్ విందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా, రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజాప్రతినిధులు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి హాజరయ్యే ఇఫ్తార్ విందు నిర్వహణ ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ నేడు సంబంధిత అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా రంజాన్ తొలి శుక్రవారం నాడైన 15 న సీఎం రేవంత్ రెడ్డి ముస్లీమ్ సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్న సందర్భంగా విస్తృత ఏరాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. రంజాన్ మొదటి శుక్రవారం సందర్భంగా ఎల్.బి స్టేడియం లో ముస్లీమ్ సోదరులకు సాయంత్రం ఇఫ్తార్ విందు ఇవ్వనున్నారని ఆయన తెలిపారు. ఇఫ్తార్ విందులో ముస్లీమ్ సోదరులు నమాజ్ చేయుటకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఇఫ్తార్ లో పాల్గొనే ప్రతి ఒక్కరికి భోజన సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. త్రాగు నీరు, మొబైల్ టాయిలెట్స్ తదితర మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రంజాన్ మాసం సందర్భంగా ముస్లింలకు ఎలాంటి అసౌకర్యం, ఇబ్బందులు కలగకుండా తగు ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సంబంధిత అధికారులను కోరారు. ఎల్బీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించిన వారిలో రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, సీఎం కార్యదర్శి షానవాజ్ ఖాసీం, ముఖ్యకార్యదర్శి అహ్మద్ నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ ఓటరు ఎటూ వైపు

హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు : లోక్‌సభ ఎన్నికల్లో గ్రేటర్ ఓటర్ ఎటు వైపు ఉంటాడనే చర్చ మొదలైంది. అసెంబ్లీ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలో అత్యధిక స్థానాలను ఆ పార్టీ కైవసం చేసుకుంది. త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో కూడా గ్రేటర్ లో ఇవే ఫలితాలు పునరావృతం కానున్నాయా లేక గ్రేటర్ ఓటర్లు మరోలా తీర్పును ఇస్తారా అనేది ప్రస్తుతం ఆసక్తి కరంగా మారింది.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం నాలుగు పార్లమెంట్ నియోజకవర్గాలు ఉన్నాయి. హైదరాబాద్, సికింద్రాబాద ,చేవెళ్ల, మల్కాజ్ గిరి గత పార్లమెంట్ ఎన్నికల్లో నాలుగు స్థానాల్లో నాలుగు పార్టీలు గెలుచుకున్నాయి.హైదరాబాద్‌లో ఎంఐఎం విజయం సాధించగా, సికింద్రాబాద్‌లో బీజేపీ, చేవెళ్లలో బిఆర్ఎస్, మల్కాజ్‌గిరిలో కాంగ్రెస్ పార్టీలు విజయం సాధించాయి. వీటిలో చేవెళ్ల, మల్కాజ్‌గిరి స్థానాల్లో కొన్ని అసెంబ్లీ నియోజకవర్గాలు మాత్రమే గ్రేటర్ కు దగ్గరగా ఉంటాయి.హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ఇందులోని మలక్ పేట,కార్వాన్ చార్మినార్, చంద్రాయణ గుట్ట,యాకుత్‌పురా , బహదూర్పురాలో ఎంఐఎం పార్టీ గెలిచింది. గోషామహల్ స్థానం మాత్రం బీజేపీ దక్కించుకుంది.సికింద్రాబాద్ లోక్‌సభ పరిధిలో మె-ుత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి ముషీరాబాద్, అంబర్ పేట, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్ , సనత్ నగర్, సికింద్రాబాద్ నియోజక వర్గాల్లో టిఆర్ఎస్ గెలిచింది. నాంపల్లిలో మాత్రమే ఎంఐఎం గెలిచింది.చేవెళ్ల లోకసభ పరిధిలో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. మహేశ్వరం ,రాజేంద్రనగర్ , శేరి లింగంపల్లి ,చేవెళ్ళలో బిఆర్ఎస్ విజయం సాధించింది. ఈ స్థానాలు గ్రేటర్ కు దగ్గరగా ఉంటాయి. మిగిలిన పరిగి ,వికారాబాద్, తాండూర్ స్థానాలను కాంగ్రెస్ పార్టీ దక్కించుకుంది.మల్కాజ్ గిరి లోక్‌సభ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి . మేడ్చల్ , మల్కాజ్‌గిరి ,కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, ఉప్పల్, ఎల్బీనగర్ ,సికింద్రాబాద్ కంటోన్మెంట్ స్థానాల్లో గులాబీ పార్టీ విజయం సాధించింది. ఈసారి మాత్రం పార్లమెంట్ ఎన్నికలను అన్నీ పార్టీలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి.ఈ కీలక సమయంలో బిఆర్ఎస్ పార్టీకి మాత్రం వరుస ఎదురు దెబ్బలు తప్పడం లేదు. అధికారం కోల్పోవడంతో ఒక్కొక్కరుగా కీలక నేతలు ఆ పార్టీకి రాజీనామా చేసి వివిధ కారణాలతో బీజేపీ,కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు.గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో మొత్తం 150 డివిజన్ లలో గులాబీ పార్టీ మెజారిటీ స్థానాలను గెలుచుకోగా....42 డివిజన్ లలో ఎంఐఎం, 40 డివిజన్‌లలో బీజేపీ, 11 డివిజన్ లలో కాంగ్రెస్ విజయం సాధించింది. త్వరలో జరగనున్న లోక్‌సభ ఎన్నికలకు ముందు గ్రేటర్ హైదరాబాద్ లో కారును ఖాళీ చేయాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తుంది. ఇప్పటికే గ్రేటర్ వ్యాప్తంగా మెజారిటీ నేతలు రేవంత్ తో టచ్ లో ఉన్నట్లు వార్తలు వస్తూ ఉండడంతో బిఆర్ఎస్ లో ఆందోళనలకు దారి తీసింది.పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతుంది. ముఖ్యంగా గ్రేటర్ పరిధిలో సికింద్రాబాద్, మల్కాజ్‌గిరి, మేడ్చల్ స్థానాలను ఎలాగైనా హస్తగతం చేసుకోవాలని కాంగ్రెస్ భావిస్తోంది.సికింద్రాబాద్ ప్రస్తుతం బీజేపీ ఖాతాలో ఉంది. అక్కడి నుంచి రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు,కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బరిలో ఉన్నారు. అయితే ఈసారి సికింద్రాబాద్ స్థానంపై కూడా కాంగ్రెస్ ఫోకస్ పెట్టింది. మాజీ మేయర్ రామ్మోహన్‌కు సికింద్రాబాద్ టికెట్ కేటాయిస్తారని ప్రచారం జరుగుతుంది.మరోవైపు మల్కాజ్‌గిరి ఎంపీ స్థానం ఎటూ కాంగ్రెస్ ఖాతాలోనే ఉంది.ఇక్కడి నుంచి గత లో సభ ఎన్నికల్లో విజయం సాధించిన రేవంత్ రెడ్డి ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కొడంగల్ ఎమ్మెల్యేగా గెలిచి సీఎం పదవి దక్కించుకున్నారు. దీనిని కూడా చేజారిపోకుండా భారీ మెజారిటీతో గెలిపించాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఇందులో భాగంగానే మాజీ ఎంపీ



ఇప్పటికే గ్రేటర్ వ్యాప్తంగా మెజారిటీ నేతలు రేవంత్ తో టచ్ లో ఉన్నట్లు వార్తలు వస్తూ ఉండడంతో బిఆర్ఎస్ లో ఆందోళనలకు దారి తీసింది.పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పావులు కదుపుతుంది.

అంజన్ కుమార్ యాదవ్ కుమారుడు అనిల్ కుమార్ యాదవ్ కు రాజ్యసభ టికెట్ ఇచ్చారని ప్రచారం జరుగుతుంది.బిఆర్ఎస్ ఖాతాలో ఉన్న చేవెళ్ల సీటును కూడా దక్కించుకోవాలని కాంగ్రెస్ వ్యూహాలు రచిస్తోంది.అధికారం చేపట్టినప్పటి నుంచి అనూహ్య నిర్ణయాలతో ఆశ్చర్యపరుస్తున్న సీఎం రేవంత్ రెడ్డి ఓవైపు ముఖ్యమంత్రిగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ నే మ-రోవైపు పిసిసి అధ్యక్షుడిగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తున్నారు.ఇప్పటికే హామీ ఇచ్చిన ఆరు గ్యారంటిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం,రూ.500 లకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత విద్యుత్,ఆరోగ్య శ్రీ భీమా పెంపు,ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకలను రేవంత్ ప్రారంభించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్యంగా ప్రజా పాలన కార్యక్రమాన్ని ప్రమోట్ చేసుకుంటున్నారు. ప్రజా సమస్యలను తెలుసుకోవడం, వాటి పరిష్కారం కోసం అడుగులు వేయడం ప్రభుత్వానికి ప్లస్ అయింది. అన్ని వర్గాల నుంచి కాంగ్రెస్ పార్టీకి ప్రస-్తతానికి మంచి స్పందన వస్తుండటం ఆ పార్టీలో ఉత్సాహాన్ని నింపుతోంది.గ్రఓటర్లపై కాంగ్రెస్ పాలన ప్రభావం ఉండవచ్చని ఈసారి గ్రేటర్ ఓటరు మనసు మారి కాంగ్రెస్ వైపు చూడవచ్చనే అంచనాలు ఉన్నాయి. గ్రేటర్ ఓటర్లు ఎవరికి పట్టం కడతారో తెలియడానికి మరికొంత సమయం పట్టనుంది.

RNI: TELTEL12215
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu
# ప్రభాత సూర్యుడు
నిజం దాగదు.. వార్త ఆగదు | జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

## తెలంగాణలో మోడీ గాలి..కేంద్రంలో మళ్లీ బీజేపీదే అధికారం

**మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**సూర్యాపేట - ప్రభాతసూర్యుడు :** హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి టెలికాన్ఫరెన్స్ వాయిస్ రికార్డ్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఢిల్లీ నుంచి హఠాత్తుగా బిజెపి అధిష్టానం నుంచి పిలుపు వచ్చింది...నల్గొండ ఎంపీ టికెట్ ఆఫర్ ఇస్తే కండువా కప్పుకున్నా. తెలంగాణ లో మోడీ గాలి వీస్తుంది...10 నుంచి 12 ఎంపి సీట్లు బిజెపి గెలుస్తుంది. కేంద్రంలో మళ్ళీ బీజేపీదే అధికారం.. మోడీనే మళ్ళీ ప్రధాని అవుతారు. బీఆర్ ఎస్ లో పోటీ అంటేనే నేతలు భయపడి పోతున్నారు. ఆర్థిక బలం ఉన్న రంజిత్ రెడ్డి, పైళ్ల శేఖర్ రెడ్డి కూడా బ్యాకయ్యారు. సీఎం రేవంత్ రెడ్డిని దింపాలని కాంగ్రెస్ వాళ్ళే అనుకుంటు న్నారు. నేను హుజూర్‌నగర్‌లో పొలిటికల్ ఎంట్రీ ఇచ్చినప్పుడు బీఆర్‌ఎస్‌కు ఒక్క సర్పంచ్ కూడా లేదు. అలాంటి పార్టీని ఎక్కడికో తీసు కొచ్చాం. రెండు రోజుల్లో కార్యాచరణపై చర్చిస్తా నని సైదిరెడ్డి మాట్లాడిన వాయిస్ చక్కర్లు కొడుతోంది.



# సంపాదకీయమ్..

## కలవరపెడుతున్న ఎర్ర సముద్రం

ప్రపంచ నౌకా వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం సాగించే వాణిజ్య నౌకలపై హూతీ తిరుగుబాటుదారుల దాడులు అభివృద్ధి చెందిన, చెందుతున్న దేశాలను తీవ్రంగా కలవరపరుస్తున్నాయి. అగ్రరాజ్యం అమెరికా.. యుద్ధానికి దిగింది. యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై బాంబుల వర్షాన్ని కురిపించింది. సుదీర్ఘ విరామం తరువాత అమెరికా ప్రత్యక్ష యుద్ధానికి దిగడం, అది కూడా మధ్య తూర్పు దేశంపై కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది. బ్రిటన్ సహా వివిధ దేశాల సహకారంతో ఈ దాడులకు పూనుకుంది అమెరికా. బ్రిటన్, ఆస్ట్రేలియా, బహ్రెయిన్, కెనడా, నెదర్లాండ్స్ దేశాలు.. ఈ దాడుల్లో అమెరికా సైన్యానికి తమవంతు సహాయ, సహకారాలను అందించాయి. త్వరలో భారత్ కూడా తన నిర్ణయాన్ని ప్రకటించాల్సిన పరిస్థితి ఏర్పడినట్టయింది. ఈ దేశంలోని హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలపై వైమానిక దాడులను ప్రారంభించినట్లు ఆ దేశాధ్యక్షుడు జో బైడెన్ ప్రకటించారు. సముద్ర మార్గాన్ని తమ ఆధీనంలోకి తెచ్చుకుంటూ భయభ్రాంతులకు గురి చేస్తోన్న హౌతి తిరుగుబాటుదారుల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు వైట్ హౌస్ ఓ ప్రకటన విడుదల చేసింది. కొద్ది రోజులుగా ఆసియా సహా పలు పాశ్చాత్య దేశాలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తోన్నారు యెమెన్‌లోని హౌతి తిరుగుబాటుదారులు. యెమెన్‌కు ఆనుకుని ఉన్న ఎర్ర సముద్రంపై పట్టును సాధించారు. ఈ మార్గంలో తిరుగాడే నౌకలను తమ ఆధీనంలో తెచ్చుకుంటోన్నారు. సిబ్బందిని అపహరిస్తోన్నారు. ఇటీవలే భారత్‌కు చెందిన నౌకను కూడా హౌతీ రెబెల్స్ స్వాధీన పర్చుకున్న విషయం తెలిసిందే. ప్రపంచాన్ని చుట్టుముట్టిన ఆర్థిక మాంద్యానికి తోడు సరకుల రవాణా వ్యవస్థను హూతీలు దెబ్బ తీయడం వల్ల ద్రవ్యోల్బణం మరింతగా విజృంభిస్తుందని ఆర్థికవేత్తలు ఆందోళన చెందుతున్నారు. సంక్షుభిత గాజాపై ఇజ్రాయెల్ యుద్ధానికి ప్రతీకారంగా ఎర్ర సముద్రంలో దాడులు చేస్తున్నామని హూతీలు ప్రకటించారు. హూతీలను నిరోధించి ఎర్ర సముద్రం ద్వారా నౌకా రవాణాను సురక్షితం చేయడానికి అమెరికా, యుకె మిలిటరీ దాడులను ఉధృతం చేసినా హూతీలు వెనక్కి తగ్గడం లేదు.ఎర్ర సముద్ర నౌకలపై దీర్ఘ కాల దాడుల ఫలితంగా ప్రపంచంలోని అనేక దేశాల్లో ఆయిల్, గ్యాస్, బియ్యం, గోధుమలు వంటి నిత్యావసరాల ధరలు మరింతగా పెరిగి పేద దేశాల్లో ఆకలి చావులు కూడా సంభవిస్తా- యని ఆర్థికవేత్తలు అంచనా వేస్తున్నారు. అయినా పెద్దన్నలా వ్యవహరించే అగ్ర రాజ్యాలు గాజా సంక్షోభాన్ని పరిష్కరించడానికి బదులు హూతీలపై దాడులు చేయడం అగ్నికి ఆజ్యం పోయడమేనని వారు అంచనా వేస్తున్నారు. హూతీల దాడుల ఫలితం ప్రస్తుతం కొన్ని దేశాలకే పరిమితమైనా మున్ముందు భారత్‌తో సహా అన్ని దేశాలు పెరిగే ధరలతో సతమతంకాక తప్పదని ఆర్థికవేత్తలు ప్రమాద ఘంటికలను మోగిస్తున్నా పెద్ద దేశాల పాలకులు మేల్కోవడం లేదు. ప్రపంచ వాణిజ్యంలో కీలకమైన ఎర్ర సముద్రంలో ఇప్పటి దాకా 40 వాణిజ్య నౌకలపై దాడులు జరిగాయి.ఉద్యోగాలు చేయడమంటే ప్రాణాలతో చెలగాటమేనని నౌకల సిబ్బంది చెబుతున్నారు. నౌకల యజమానులు కూడా పెరిగిన కార్గో బీమా రేట్లతో ఎర్ర సముద్రం పేరు చెబితేనే వణికిపోతున్నారు. యూరపు, ఆసియా, ఆస్ట్రేలియాల మధ్య సూయజ్ కెనాల్, ఎర్ర సముద్రం ద్వారా ప్రయాణం దగ్గరి దారి అని ప్రపంచానికి తెలుసు. ఇలా కాకుండా మరో రూటులో ప్రయాణం మరింతగా ఖర్చులు పెంచుతుంది. ప్రపంచ వాణిజ్యంలో 15 శాతం నౌకాయానం ఎర్ర సముద్రం ద్వారానే జరుగుతుందంటే ఈ దారి ప్రాముఖ్యత ఏమిటో అర్థమవుతుంది. గడిచిన రెండు రోజులుగా హూతీ తిరుగుబాటుదారులు అమెరికా యుద్ధ నౌకలపై క్షిపణులు, డ్రోన్ల సాయంతో చేస్తున్న దాడులకు అమెరికా దళాలు ఎదురు దాడి చేసి డ్రోన్లను, క్షిపణులను ధ్వంసం చేశాయి. ఎంఎస్‌సి స్కై అనే వాణిజ్య నౌకపై కూడా హూతీలు భీకర దాడులు చేయడంతో సముద్రం మరింతగా ఎరుపెక్కింది.ఆ నౌక సిబ్బంది సాయం కోరడంతో భారత నౌకాదళానికి చెందిన ఐఎన్ఎస్ కోల్‌కతా ఎర్ర సముద్రానికి యుద్ధ ప్రాతిపదికగా చేరుకొని నౌకలోని 23మంది సిబ్బందిని కాపాడారు. ఇలాంటి సంఘటనలు అక్కడ నిత్యకృత్యంగా మారాయి. హూతీల దాడుల కారణమో మరేమిటో తెలియదు గాని ఎర్ర సముద్రం అడుగున నిర్మించిన మూడు డేటా కేబుల్స్ తెగిపోయి అంతర్జాతీయంగా 25శాతం డేటా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడినట్లు టెలికం సంస్థలు ప్రకటించాయి. ప్రపంచంలోని దిగ్గజ సంస్థలైన అమెజాన్, గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా వంటి కంపెనీలు లక్షల కోట్లతో ఈ కేబుల్స్‌ను నిర్మించాయి. ప్రపంచ కమ్యూనికేషన్‌కు కీలకమైన ఇంటర్‌నెట్‌కు ఈ కేబుల్సే కీలకం. ఇటీవలి కాలంలో ఇంటర్‌నెట్ అంతరాయాలకు కేబుల్స్ తెగిపోవడం కూడా ఒక కారణంగా టెలికాం సంస్థలు చెబుతున్నాయి. హూతీల దాడుల ప్రభావం ఇలా బహుముఖంగా వుండడం కూడా ప్రపంచాన్ని కలవరపరిచే అంశంగా చెప్పవచ్చు.ఇప్పటికే హూతీల దాడుల వల్ల ఒక ట్రిలియన్ డాలర్ల వాణిజ్యం దెబ్బ తిన్నదని అంచనా. దాడుల భయంతో కార్గో ఇన్సూరె- న్స్‌ను కూడా కంపెనీలు 0.6 నుంచి 2 శాతానికి పెంచాయి. దీనివల్ల షిప్పింగ్ ఛార్జీలు కూడా 100 నుంచి 150 శాతం పెరిగాయి. ఎగుమతులు, దిగుమతుల వ్యయం పెరగడంతో అనేక దేశాల్లో నిత్యావసర వస్తువులతో పాటు వివిధ రంగాల వినియోగ వస్తువులు కూడా పెరుగుతున్నాయి. ఆర్థిక మాంద్యంతో ఉపాధి పోవడం, సరకుల ధరలు పెరగడంతో అన్ని వర్గాలకు జీవన వ్యయం భారంగా మారుతున్నది. యుద్ధాలను నివారించే ఐక్యరాజ్య సమితి వంటి సంస్థలు ఎర్ర సముద్రం సంక్షోభానికి తాత్కాలిక పరిష్కారాలు కనుగొనే బదులు అసలు మూలాన్ని గుర్తించి ఆ దిశగా శాశ్వత పరిష్కార ఆలోచించకుంటే అన్ని దేశాలకు మున్ముందు ఆర్థిక గండాలే.

## టీఎస్ టీజీగా మారుస్తూ గెజిట్ నోటిఫికేషన్




**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్ లపై తెలంగాణ ప్రభుత్వం తన పంతం నెగ్గించుకుంది. రాష్ట్ర వాహనాల రిజిస్ట్రేషన్ ప్లేట్లను టీఎస్ నుండి టీజీ కి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఉపరితల రవాణా శాఖ గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ విషయాన్ని ఢిల్లీలో తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డా.మల్లు రవి కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. తెలంగాణలో ఏర్పాటైన ప్రభుత్వం టీఎస్ పేరును ఉటీగా మార్చాలని నిర్ణయించడం తెలిసిందే. గత కేబినెట్ భేటీలో తెలంగాణ స్టేట్ బదులుగా తెలంగాణ గవర్నమెంట్ అని మార్చాలని నిర్ణయించారు సీఎం రేవంత్ రెడ్డి. దీంతో టీఎస్ అని ఉన్న వాహనాలు, ఇతర సంస్థల పేర్లు టీజీ అని మారుస్తారా అనే సందేహాలు వ్యక్తమయ్యాయి. ప్రస్తుతం ఉన్న టీఎస్ నెంబర్ ప్లేట్లను మార్చుకోవాల్సిన అవసరం లేదని కొత్తగా కొనుగోలు చేసిన వాహనాలకే నెంబర్ ప్లేట్లను ఇలా రిజిస్టర్ చేస్తారని సైతం ప్రచారం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం కోరినట్లుగానే రాష్ట్ర రిజిస్ట్రేషన్ కోడ్‌ను టీఎస్ నుంచి టీజీగా మార్పు చేస్తూ కేంద్ర రవాణాశాఖ గెజిట్ నోటిఫికేషన్ మంగళవారం రాత్రి విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు సైతం ఇదే తరహాలో మార్పులు జరిగాయి.

# జాగృతిపైనే కవిత దృష్టి!



**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కుమార్తె, ఎమ్మెల్సీ కవిత పార్లమెంటు ఎన్నికల బరిలో ఉండటం లేదని స్పష్టమయింది. నిజామాబాద్ నుంచి గతంలో గెలిచిన కవిత.. ఓ సారి ఓడిపోయారు. ఈ సారి అక్కడే పోటీ చేసేందుకు గతంలో సన్నాహాలు చేశారు. కానీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల తర్వాత ఒక్క సారిగా వెనుకడుగు వేశారు. పోటీ గురించి మాట్లాడటం లేదు. అంతే కాదు నిజామాబాద్ బీఆర్ఎస్ వ్యవహారాలు కూడా చూసుకోవడంలేదు. పూర్తిగా తన తెలంగాణ జాగృతి సంస్థ బలోపేతంపైనే దృష్టి పెట్టారు. తాను చేసే కార్యక్రమాలు పూర్తిగా జాగృతి పేరు మీదనే నిర్వహిస్తున్నారు.లోక్ సభ ఎన్నికలకు సంబంధించి పార్టీ అధినేత నిర్వహించిన కీలక సమావేశాల్లో సైతం ఆమె కనిపించలేదు. కవిత పార్లమెంటు ఎన్నికల్లో నిలబడాలంటే ఆమె సొంత నియోజకవర్గంగా చెప్పుకునే నిజామాబాద్ నుండే బరిలో దిగుతారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికలకు ఆమె ఉమ్మడి నిజామాబాద్ లోనే ఎక్కువగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కానీ అక్కడ 9 అసెంబ్లీ సెగ్మెంట్లకు గానూ కేవలం రెండు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. 2018 ఎన్నికల్లో 8 స్థానాల్లో గెలవగా, యల్లారెడ్డిలో కాంగ్రెస్ గెలిచింది. అనంతరం ఆ ఒక్క కాంగ్రెస్ ఎమ్మెల్యే కూడా గులాబీ గూటికి చేరారు. కానీ ఈసారి కేవలం రెండు స్థానాలకే బీఆర్ఎస్ పరిమితం అయింది. 2018 ఎన్నికల్లో ఒక్క సీటు కూడా గెలవని బీజేపీ 3 సీట్లు, కాంగ్రెస్ 4 సీట్లు గెలుచుకుంది. అంతేకాదు కామారెడ్డిలో సీఎం అభ్యర్థులు కేసీఆర్, రేవంత్ రెడ్డిలు సైతం బీజేపీ అభ్యర్థి చేతిలో ఓడిపోయారు. నిజామాబాద్ కి పసుపు బోర్డు కేటాయించడంతో స్థానిక ఓటర్లలో బీజేపీపై విశ్వాసం పెరిగిందన్న అభిప్రాయం ఉంది. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉంది కాబట్టి ఆ ప్రభావం పార్లమెంటు ఎన్నికల్లోనూ కాంగ్రెస్ కి పాజిటివ్ అవ్వొచ్చు. దీంతో ఉమ్మడి నిజామాబాద్ వ్యాప్తంగా పోటీ కాంగ్రెస్, బీజేపీ మధ్యనే ఉండే ఛాన్స్ ఉంది. ఈ సమీకరణాలన్నీ అంచనా వేసుకున్న తర్వాత పోటీకి దూరంగా ఉన్నారన్న అభిప్రాయాలు ఉన్నాయి. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనతో కేసీఆర్ టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చారు. ఆ సమయంలో కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో కవితే కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కు ప్రచారం వచ్చేలా చేయడంలో కవితే కీలకంగా వ్యవహరించారు. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు స్వరాష్ట్రంలో ఓటమి చవిచూడ టంతో కారు పార్టీ డీలా పడింది. జాతీయ రాజకీయాల సంగతి పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. తెలంగాణలో అనుకూల ఫలితం వచ్చి ఉంటే కవిత ఎంపీగా పోటీ చేసేవారు. కేసీఆర్ నేషనల్ పాలిటిక్స్ లో బిజీగా ఉండేవారు.. కవిత కూడా రాష్ట్ర రాజకీయాల్లో కనిపించే వారు. దీంతో నాలుగు ఉద్యోగాల తాలూకా మారక ఎక్కువగా కనిపించేది కాదు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. ఇప్పుడు మెదక్ నుంచి పోటీ చేయించడానికి కూడా కేసీఆర్ సిద్ధంగా లేరని అంటున్నారు. ఓటమి భయంతో కేసీఆర్ కూతుర్ని నిజామాబాద్‌లో పోటీ చేయించడం లేదని, దమ్ముంటే పోటీ చేయించాలని రేవంత్ రెడ్డి భద్రాచలంలో సవాల్ విసిరారు. బీఆర్ఎస్ - బీజేపీ మధ్య లోపాయికారిక ఒప్పందం ఉందని అధికార కాంగ్రెస్ పార్టీ ఆరోపిస్తోంది. లిక్కర్ స్కామ్ లో కవితని అరెస్ట్ చేయకపోవడానికి కూడా కారణం అదేనంటూ బలంగా వాదిస్తున్నాయి. ఇక అందులో భాగంగానే నిజామాబాద్ బీజేపీ ఎంపీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ కి మేలు చేకూర్చడానికి కవితని పోటీలో ఉంచడం లేదని అంటున్నారు. ఓ దమ్మీ క్యాండిడేట్ ని నిలబెట్టి, బీజేపీకి రహస్య మద్దతు ఇస్తారనే టాక్ నడుస్తోంది. దీన్ని రేవంత్ రెడ్డి హైలెట్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.మరో వపు కవిత బీఆర్ఎస్ తరపున కాకుండా.. తెలంగాణ జాగృతి తరపన రాజకీయ కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళల ప్రయోజనాలకు విఘాతం కలిగిస్తున్న జీఓ 3ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కవిత ఇతర భారత్ జాగృతి కార్యకర్తలతో కలిసి ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించారు. తాజాగా అసెంబ్లీలో పూలే విగ్రహం కోసం బీసీ సంఘాలతో కూడా జాగృతి తరపునే సమావేశం నిర్వహించారు. పైగా బీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొనడం లేదు. పార్టీ తరపున నిజామాబాద్ లో ఇప్పుడు ప్రచారం చేయడం లేదు. లోక్ సభ ఎన్నికలు వస్తున్నందున అక్కడ నిలబడబోయే అభ్యర్థి కోసం కూడా కసరత్తు చేయడం లేదు. దీంతో రాజకీయం విషయంలో కవిత తన సొంత బాటను ఎంచుకుంటున్నారన్న వాదన వినిపిస్తోంది. దీనికి కారణం రాజకీయ వ్యూహమా కాదా అన్నది ముందు ముందు క్లారిటీ వచ్చే అవకాశం ఉంది.

> జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పాలనే ఆలోచనతో కేసీఆర్ టీఆర్ఎస్ ని బీఆర్ఎస్ గా మార్చారు. ఆ సమయంలో కేసీఆర్‌కు జాతీయ రాజకీయాల్లో కవితే కీలకంగా వ్యవహరించారు. జాతీయ స్థాయిలో బీఆర్ఎస్ కు ప్రచారం వచ్చేలా చేయడంలో కవితే కీలకంగా వ్యవహరించారు. తానొకటి తలిస్తే దైవమొకటి తలచినట్లు స్వరాష్ట్రంలో ఓటమి చవిచూడ టంతో కారు పార్టీ డీలా పడింది. జాతీయ రాజకీయాల సంగతి పక్కన పెట్టినట్టే కనిపిస్తోంది. తెలంగాణలో అనుకూల ఫలితం వచ్చి ఉంటే కవిత ఎంపీగా పోటీ చేసేవారు. కేసీఆర్ నేషనల్ పాలిటిక్స్ లో బిజీగా ఉండేవారు.. కవిత కూడా రాష్ట్ర రాజకీయాల్లో కనిపించేవారు. దీంతో నాలుగు ఉద్యోగాల తాలూకా మారక ఎక్కువగా కనిపించేది కాదు. కానీ సీన్ రివర్స్ అయ్యింది. కవిత బీఆర్ఎస్ తరపున కాకుండా.. తెలంగాణ జాగృతి తరపన రాజకీయ కార్యక్రమాలు చేపడుతున్నారు.

# నల్గొండ బీజేపీలో ఇంటిపోరు

**నల్గొండ- ప్రభాతసూర్యుడు :** లోక్ సభ ఎన్నికలకు సమయం సమీపిస్తుండటంతో హ్యాట్రిక్ సర్కార్ లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ దూకుడు పెంచింది. తెలంగాణలో అత్యధిక స్థానాలపై కన్నేసిన కషాయ దళం.. ఇందుకు అనుగుణంగా పావులు కదుపుతోంది. ఈ క్రమలోనే ఇతర పార్టీల నేతలను సైతం కమలం గూటి చేరుకుని పార్టీ బలోపేతంపై దృష్టి సారించింది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి బీజేపీలో చేరిపోయారు. ఇదే ఇప్పుడు ఆ పార్టీలో తీవ్ర దుమారం రేపుతోంది. సైదిరెడ్డి చేరికపై గుర్రుగా ఉన్న బీజేపీ క్యాడర్.. ఎంపీ టికెట్ మాత్రం ఇవ్వవద్దని తెగేసి చెబుతున్నారు. ఆయనకు ఎంపీ టికెట్ ఇస్తే సీనియర్ నేతలు సైతం తాడోపేడో తేల్చుకుంటామంటున్నారట.పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ మూడోసారి విజయం సాధించి, ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ హ్యాట్రిక్ సాధించాలని ప్రత్యేక వ్యూహంతో ముందుకు సాగుతోంది. హైదరాబాద్ ఆనుకుని ఉన్న పార్లమెంటు స్థానాలపై బీజేపీ స్పెషల్ ఫోకస్ చేసింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలపై బీజేపీ ప్రత్యేక కార్యాచరణ రూపొందించింది. ఇప్పటికే భువనగిరి నుంచి బీజేపీ అభ్యర్థిగా మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ ను ప్రకటించింది. కానీ నల్లగొండలో బలమైన అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది.రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. ఇందులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌తో బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి జోరుగా వలసలు జరుగుతున్నాయి. నల్లగొండ లోక్ సభ నియోజకవర్గంలో గట్టి పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిని పార్టీలో చేర్చుకుని కాషాయ కండువా కప్పారు. ఇదే ఇపుడు ఆ పార్టీలో దుమారం రేపుతోంది. ఆ మాజీ ఎమ్మెల్యే పట్ల బీజేపీ క్యాడర్, జిల్లా పార్టీ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట. తమకు కనీస సమాచారం, సంప్రదింపులు లేకుండా నేరుగా ఎలా చేర్చుకుంటారని ముఖ్యనేతలు, క్యాడర్ బీజేపీ అధిష్ఠానాన్ని ప్రశ్నిస్తోందట. సదరు మాజీ ఎమ్మెల్యే పార్టీలో చేరికపై లోకల్ క్యాడర్ అభ్యంతరం వ్యక్తం చేయడం పార్టీ అధిష్టానానికి పెద్ద తలనొప్పిగా మారిందట. బీజేపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయించి, రాళ్ల దాడులు చేయించిన వారిని ఎలా చేర్చుకుంటారని రాష్ట్ర అగ్ర నాయకత్వంలోని నేతలు కూడా ప్రశ్నిస్తున్నారటసూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంబోడులో గిరిజనుల భూములను బీఆర్ఎస్ నేతలు ఆక్రమణలకు పాల్పడ్డారనే ఆరోపణలు వచ్చాయి. ఈ భూములను రక్షించేందుకు 'గిరిజన భరోసా యాత్ర' పేరుతో బీజేపీ అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కు2021 ఫిబ్రవరిలో గుర్రంబోడులో పర్యటించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తల మధ్య జరిగిన ఘర్షణ రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. అక్రమ కేసులతో కొందరు బీజేపీ నేతలు జైలుకు కూడా వెళ్లి వచ్చారు. ఆ వివాదానికి కారణమని భావిస్తున్న సైదిరెడ్డిని పార్టీలో చేర్చుకోవడాన్ని సూర్యాపేట జిల్లాకు చెందిన బీజేపీ నేతలు జీర్ణించుకోలేకపోతున్నారట. ఈ జిల్లాకు చెందిన బీజేపీ నేతలు సంకినేని వెంకటేశ్వర రావు, భాగ్యరెడ్డిలు పార్టీ అగ్ర నేతలతో విబేధిస్తున్నారట. పార్టీ నేతలను జైలు పాలు చేసినవారిని ఎలా చేరదీస్తారంటూ అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారట. నల్లగొండ లోక్ సభ సెగ్మెంట్ పరిధిలో పార్టీ బలోపేతానికి మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిని పార్టీలో చేర- ్చుకున్నారుఅయితే నల్లగొండ ఎంపీ టికెట్ మాత్రం సైదిరెడ్డి ఇవ్వద్దని ఆ పార్టీ నేతలు డిమాండ్ చేస్తున్నారట. పార్టీలో కొత్తగా చేరిన వాళ్లకే టికెట్లు ఇస్తున్నారని, తమను అవమానిస్తే తాడో పేడో తేల్చుకుంటామని సీనియర్ నేతలు అంతర్గత సమావేశాల్లో హెచ్చరిస్తున్నారట. ఈ విషయాన్ని పార్టీ అగ్రనేతల దృష్టికి తీసుకెళ్లేందుకు సిద్ధమవుతున్నారట.



> నల్లగొండలో బలమైన అభ్యర్థి కోసం బీజేపీ కసరత్తు చేస్తోంది.రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని బీజేపీ, అందివచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటోంది. ఇందులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ ఆకర్ష్‌తో బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి జోరుగా వలసలు జరుగుతున్నాయి. నల్లగొండ లోక్ సభ నియోజకవర్గంలో గట్టి పోటీ ఇవ్వాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే సైదిరెడ్డిని పార్టీలో చేర్చుకుని కాషాయ కండువా కప్పారు. ఇదే ఇపుడు ఆ పార్టీలో దుమారం రేపుతోంది.



## తహశీల్దార్ ఇంట్లో ఏసిబి సోదాలు

**జమ్మికుంట - ప్రభాతసూర్యుడు :** జమ్మికుంట తహసీల్దార్ రజినీ ఇంట్లో ఏసీబీ సోదాలు నిర్వహిస్తోంది. రజినీ ఆదాయానికి మించి ఆస్తులను కలిగిఉన్నారని ఏ సి బి కేసు నమోదు చేసినట్లు తెలుస్తోంది. కాగా హన్మకొండలోఉన్న తహసీల్దార్ రజనీ ఇంటితో పాటు ఆమె బంధువుల ఇళ్లలో సైతం ఏ సి బి అధికారులు ఏకకాలంలో సోదాలు నిర్వహిస్తున్నారు. ఇదిలాఉండగా అధికారాన్ని అడ్డం పెట్టుకుని పెద్ద మొత్తంలో తహశీల్దార్ రజని పెద్దమొత్తంలో ఆస్తులు సంపాదించినట్లు ఆరోపణలు ఉన్నాయి.

## పశుసంవర్ధక శాఖలో విజిలెన్స్ విచారణ

**హైదరాబాద్ - ప్రభాతసూర్యుడు :** పశుసంవర్ధక శాఖలో విజిలెన్స్ విచారణ మొదలయింది. గొర్రెలు, చేపలు స్కీమ్ లపై విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. మాసబ్ ట్యాంక్ లోని పశుసంవర్ధక శాఖలో మంగళవారం ఫైల్స్ ను తనిఖీ చేసిన విజిలెన్స్ టీం, కీలక ఫైల్స్ మాయమైనట్టు గుర్తించింది. గొర్రెల స్కీం లో భారీగా అవినీతి జరిగినట్టు విజిలెన్స్ అధికారులు గుర్తించారు. విజిలెన్స్ విచారణ అనంతరం ప్రభుత్వానికి ప్రాథమిక నివేదిక ఇవ్వనున్నారు.మ- రోవైపు, గొర్రెల స్కాంపై ఏసీబీ దూకుడు పెంచింది.

Printed, Published and Owned by CHERUKU UPENDAR, Printed at Akshaya Printers, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, EDITOR CHERUKU UPENDAR, PUBLICATION at HAMSA PUBLICATIONS, H/No: 7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR, ABDULLAPURMET MANDAL, HAYATH NAGAR, PIN:501505, RANGAREDDY DISTRICT/ HYDERBAD CITY, TELANAGANA, E-mail: upendrabbk@gmail.com, RNI:TELTEL12215